విశాలాంధ్ర

రాష్ట్రం బాగుండాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలి

పార్టీ మండల అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రం బాగుండాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్ర బాగుపడుతుందని టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. ఆయన ఆదివారం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలం విశ్వనాథపురం గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి వెళ్ళి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు రోజురోజుకు పెరుగుపోవటం వల్ల సామాన్య ప్రజల జీవన స్థితి గతులు మరింత దిగచారు తున్నాయని అరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ. 1500 ఉన్న ట్రాక్టర్ లోడు ఇసుక జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడు రెట్లు పెంచిందని ఆరోపించారు. పెరిగిన ధరలు తగ్గాలన్నా, నిరుద్యోగులకు జాబ్‌లు రావాలన్నా.. ఏపీ పరిశ్రమలు రావాలన్నా చంద్రబాబు రావాలని నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, పార్టీ ఎంపీటీసీ పట్ట సింహాచలం, సీనియర్ నాయకులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాసరావు, సాసుమంతు ఆనందరావు, హనుమంతు అప్పలరాజు, దేవాది సింహాద్రి, లొట్టి రాహుల్, కల్లి లక్ష్మణ్‌రెడ్డి, కల్లి నాగయ్యరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, బాదాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, లాడి శ్రీనివాసరావు, బి.రంగరావు, తంగుడు సునీల్, కొత్తపేట, కిష్టపురం కింజరాపు యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

చంద్రబాబు రాజకీయం ఆంధ్రాలో మారటతల్లి ప్రేమలా ఉంది

ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర - పోలాకి : చంద్రబాబు నాయుడు చేసే రాజకీయం ఆంధ్రలో మారటతల్లి ప్రేమలా ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు అన్నారు. ఆదివారం పోలాకి మండల కేంద్రంలో నరసన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ డోల సీతారాముల నాయుడు కాంస్య విగ్రహ విష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చంద్ర బాబు నాయుడుకు ఆంధ్రాలో నివాసం కూడా లేదని తన పెట్టుబడులు తెలంగాణలో ఉన్నాయని అందుకే తెలంగాణలో పబ్బం గడపాలని చూస్తు న్నట్లు ఆరోపించారు. అమరావతిలో నాడు కొనుగోలు చేసిన భూములను నేడు రియల్ ఎస్టేట్‌గా మార్చుకోవాలని చూస్తున్నట్లు కనిపిస్తుందని అన్నారు. ఇప్పుడు అభివృద్ధి చెందిన తెలంగాణ కోసం 70 సంవత్సరాలు సేవ చేసామని అన్నారు. ఇంకా మోసపోకూడదని చంద్రబాబు నాయుడు గుర్తుతెరగాలని కోరారు. చంద్రబాబు నాయుడు ఎన్ని మాటలు చెప్పినా ప్రజల్లో విశ్వాసం లేదని చెప్పారు. రాజకీయంలో ఈ స్థాయికి చేరుకున్నానంటే దివంగత నేత స్వర్గీయ సీతారామనాయుడు గారు కృషి ఎన లేనిదని కొనియాడారు. మండల పరిషత్ అధ్యక్షులుగా ఎమ్మెల్యేగా గెలుపునకు ఎంతో సహకరించారని తన రాజకీయ గురువు డోలా సీతారాముల నాయుడని గుర్తు చేసుకున్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ దివంగత నేత డోల సీతా రామనాయుడు మా కుటుంబానికి శ్రేయోభిలాషిని మంచి విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆ మేరకే ఔనత్యం పొందారని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అందవరపు సూరిబాబు స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ డోల జగన్ మోహన్ రావు పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

రాష్ట మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - కాశీబుగ్గ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, మొక్కలు మనకు ప్రాణవాయువు అందిస్తుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం చినబాడాం చర్చిలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు వలన మనకు ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్లు బొర క్రిష్ణారావు, మీసాల సురేష్, కౌన్సిలర్ దువ్వాడ సత్యవతి, రమణారావు, బల్ల శ్రీనివాసరావు, మందస ఎంపిపి డొక్కరి దానయ్యలు పాల్గొన్నారు.

రూ.10వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక మేజరు పంచాయతీ పరిధిలో గల వైశ్య వీధిలో నివాసముంటున్న ఎం. నాగ మణికి ఇదే గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీవేత్త తాళాసు క్రిష్ణారావు ఆదివారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. అమె ఇల్లు నిర్మాణం కోసం డబ్బులు సరిపోక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఆయన గుర్తించి ఈ ఆర్థిక సహాయం అందించారు. అలాగే అవకాశం ఉన్నవారు అమెకు ఆర్థిక సహాయం అందిస్తే అమె ఉండటానికి గూడు నిర్మించుకుంటుందని, దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు అవసరం

విశాలాంధ్ర - పొందూరు : ఆరోగ్యవంతమైన జీవనం కోసం క్రీడలు అవసరమని పొందూరు ఎస్ఐ ఎస్.లక్ష్మణ రావు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పొందూరు నెహ్రూ పార్క్ అవరణలో ఆదివారం జరిగిన బ్లాక్ స్థాయి క్రీడల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి 98వ జయంతి (సుపరిపాలన దినోత్సవం) సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. కబడ్డీ విన్నర్ గా రాపాక, రన్నర్‌గా పొందూరు, వాలీ బాల్ విన్నర్ గా పొందూరు, రన్నర్ గా వాంగ్రంగి జట్లు గెలుపొందాయి. విజేతలైన జట్లు జిల్లా స్థాయి లో జరిగే పోటీలకు అర్హత సాధించాయని ఎన్ వై కే బ్లాక్ ఇంఛార్జి చందన రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి గ్లోబల్ స్పిర్చువల్ కౌన్సిల్ అధ్యక్షులు బండారు జై ప్రతాప్ కుమార్, బీజేపీ విజయనగరం జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కె.కోటిబాబు, కె.నాగరాజు, గ్రామ యువత పాల్గొన్నారు.

బెంతు ఒరియాలకు ఎస్టీ ధృవపత్రాలు ఇప్పించండి

కమిషన్‌కు బెంతుల వినతి

విశాలాంధ్ర - సోంపేట : జిల్లాలో గతంలో ఎస్‌టిలుగా గుర్తించబడి కొంత కాలంగా ధృవపత్రాలు నిలిపి వేయడంతో తీవ్ర ఆవేదన చెందుతున్న బెంతు ఒరియాలకు ఇప్పటికైనా ఎస్‌టి ధృవపత్రాలు ఇప్పించి న్యాయం చేయాలని జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యుడు అనంత్ నాయకోను కలిసి బెంతు ఒరియా సంఘ ప్రతినిధులు వినతి పత్రాలను అందజేశారు. సోంపేట తహశీల్దార్ కార్యాలయానికి ఆదివారం సీతంపేట ఐటీడీఏ పీఓ డాక్టర్ పి.నవ్య, పలాస ఆర్‌డిఓ సీతారామ్మూర్తిలతో కలిసి చేరుకున్న కమిషన్ సభ్యుడు అనంత నాయకోను కలిసేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో బెంతు ఒరియా సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో ఇక్కడకు చేరుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 1978 నుంచి 2003 వరకు బెంతు ఒరియాలను ఎస్‌టిలుగా గుర్తించి ధృవ పత్రాలు ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. పూర్తిగా షెడ్యూల్ ట్రైబ్ తెగలకు చెందిన బెంతు ఒరియాలు ఎటువంటి ఆస్తిపాస్తులు లేక కూలిపనులపై ఆధారపడి దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారని ఒడియా మాతృభాష కలిగి నాగరికతకు దూరంగా తీవ్ర పేదరికంలో మారుమూల పల్లెల్లో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి బెంతు ఒరియాలపై కొంత కాలంగా ఇతర సామాజిక వర్గాలు చేస్తున్న దుష్ప్రచారాల వలన ప్రభుత్వం ధృవపత్రాలు నిలిపి వేసిందని తెలిపారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలుగా నానా ఇబ్బందులు ఎదుర్కొంటు తీవ్ర అన్యాయానికి గురౌతున్న బెంతు ఒరియాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెంతు ఒరియా సంఘాల నాయకులు రామారావు, భాస్కర్ దొళాయి, శివ బిసాయి, బాబూరావు బిసాయి, సోంపేట, కంచిలి తహశీల్దార్లు రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మేజరు పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలకు పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కోటబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశుద్య పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా గ్రామంలో ఎప్పటికప్పుడు తడి, పొడి చెత్తను సేకరించి డపింగ్ యార్డులకు తరలిస్తున్నామని తెలిపారు. నిత్యం పారిశుద్యకార్మికులు పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న కాలనీలు, వీధులు ప్రతి రోజు శుభ్రం చేసి, చెత్తను తొలగించటం జరుగుతుందన్నారు. అలాగే వారానికోసారి డ్రైనేజీలు శుభ్రపరిచి బ్లిచింగ్ చల్లటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వైకాపా నేతలు కమ్మకట్టు అప్పలరాజు రెడ్డి, పండిట్ గోవిందరావు, ఇర్రి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో జిల్లా ఖ్యాతిని పెంపొందించాలి

ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు విజేతలకు నిలిచి జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని ప్రముఖ సామాజికవేత్త, ఎస్ ఎస్ ఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ మైదానంలో జరిగిన అండర్ - 14 బాలబాలికలు క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎస్ ఎస్ ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు విజేతలకు నిలవాలనీ ఆయన ఆకాంక్షించారు. పిల్లల్లో మంచి క్రమశిక్షణ అలవాటు పడేలా చేసిన ఇంటలిజెన్స్ ఎస్సై తారేకేశ్ ను సూర ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ ఎస్ ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న సూర శ్రీనివాసరావును గ్రౌండ్ కోచ్ లు, క్రీడాకారులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తారేకేశ్, గ్రౌండ్ కోచ్‌లు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి క్రీస్తు స్ఫూర్తి : ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం మండలం జె.ఆర్.పురం పంచాయతీలో డబ్ల్యుఎంఈ చర్చ్‌లో పాస్టర్లు జాన్ రత్నం, సుధాకర్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడులకు హాజరైన ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు గొప్ప సందేశాన్ని అందించారన్నారు. క్రీస్తు బోదలు ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు వైస్ ఎంపీపీ రాయపురెడ్డి బుజ్జి, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ వచ్చిగుళ్ల సాయిరాం, వైస్ సర్పంచ్ దన్నాన సీతారాం, నాయకులు ఇడదాసుల తిరుపతిరాజు, పిన్నింటి సత్యం నాయుడు, రణస్థలం మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ టేకి బ్రహ్మాజీ, బవిరి ప్రదీప్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాస్టర్లు జాన్ రత్నం, సుధాకర్, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకూ పోరాటం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపినంతవరకు పోరాటం చేస్తామని, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న అన్నారు. ఇదేం కర్మ ఈ రాష్టానికి అనే కార్యక్రమం నర్సాపురం పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వంలో క్రిస్టమస్, సంక్రాంతి కానుకలు ఇచ్చేవారని, ప్రజలకు గుర్తు చేసారు. త్వరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో సంత బొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, యువనాయకులు, తెలుగుయువత, ఐటీడీపీ, కింజరాపు యువదళం సభ్యులు, నర్సాపురం పంచాయతి నాయకులు పాల్గొన్నారు.

అనాదుల సేవలో భగవాన్ సేవకుడు

విశాలాంధ్ర - పొందూరు : మానవ సేవయే మాధవ సేవగా భావించి సత్య సాయి సేవలో పునీతులైన స్థానిక సత్యసాయి సేవా సమితి మాజీ కన్వీనర్ పెన్నం తరణయ్య శెట్టి(నానాజీ) జన్మదిన వేడుకలు పురస్కరించుకుని, ఈ ప్రాంత పరిధిలో అభాగ్యులైన, అనాధులైన, వృద్ధా, పేద సాద కూలి జనానికి తనదైన శైలిలో సేవలం దించాలనే దృక్పథంతో తన పుట్టినరోజు వేడుకలును నిరుపేదలకు సేవలందించే ఆనంద దినోత్సవంగా మలుచుకున్నారు. దిక్కు ముక్కు లేని ప్లాట్ ఫారం కే పరిమితమై చలికి ఓడుకుతూ ఒక్క క్షణం సుఖం లేక, కునుకు పట్టక, చలిపులి వేధింపులకు తహతహలాడే వృద్ధులకుదుప్పట్లు పంపిణీ చేశారు. పలు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, నిరుపేద మహిళలకు చీరలు, మూగ జీవులకు ఆహారాన్ని అందించి, అనాదులైన అభాగ్యులైన అందరూ భగవాన్ దైవ సమానులుగా భావిస్తూ, అందరితో ఆత్మీయతను పంచుకొని ఆనంద ఉత్సవాలతో అందరి ఆశీర్వాదం పుచ్చుకున్నారు. నేటి సమాజంలో సరి జోడి, సమానమైన అంతస్తు ఆర్భాటాలు ఈ మీది ఉన్న వారితోఆనందం పంచుకున్న ఈ రోజుల్లో, పేదల సేవలో పునీతులై పుట్టినరోజు జరుపుకోవడం అరుదైనవారిలో ఆధ్యాత్మిక భగవాన్ సత్య సాయి బాబా సేవకుడు పెన్నం త రనయ్య శెట్టి అందించే అమొఘ్యమైన పేదల సేవకు ప్రజలు మేధావులు అభినందిస్తున్నారు.

నాయకుల ముందు చూపే దేశాభివృద్ధికి కారణం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్న నాయకుల ఆలోచన సరళి ముందుచూపే దేశసమగ్రతకు, దేశభివృద్ధికి ప్రధానమని బీజేపీ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు అన్నారు. అప్పటి బిజెపి పార్టీ నాయకులు, భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 98వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవరావు మాట్లా డుతూ దేశాన్ని బలమైన, సుసంపన్నమైన భారత్‌గా నిర్మించడానికి వాజపేయి తీవ్ర కృషి చేశారని ఆ కృషి ఫలితమే నేడు దేశంలో అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. వాజపేయి జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 25ను 'సుపరిపాలన దినోత్సవం'గా బీజేపీ ప్రభుత్వం నిర్ణయించిందని అనేక అంశాలపై మాట్లాడారు. ఈ జయంతోత్సవ కార్యక్రమంలో రాఘవరావు తోపాటు బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వంజంగి రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుందర్ రావు, సంజీవరావు, పలువురు ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని రాజపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1991-96 విద్యా సంవత్సరములో 6 నుండి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన అల నాటి ఉపాధ్యాయులు పూడి నీలాచలం, వండి బలరామమూర్తి,పి సత్యన్నారాయణ తో పాటు పలువురు గురువులకు పూర్వ విద్యార్థులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - మందస : భారత రత్న భారత ప్రధాన మంత్రి కీర్తిశేషులు అటల్ బీహారి వాజపేయి జయంతిని ఆదివారం హరిపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొర్ల కన్నారావు, కొంచాడ సురేష్‌కుమార్, రట్టి లక్ష్మణ్, డొక్కరి పున్నలయ్య, టి.జయరాం, ఎం.మధు బాబు, ఎం.ధర్మారావు, యు.మోహనరావులు పాల్గొన్నారు.

సిద్ధాశ్రమంలో ఘనంగా మండల పూజ

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో ఇందిరానగర్ కాలనీలో వున్న సిద్ధాశ్రమంలో ఆదివారం ఘనంగా శ్రీ స్వామి అయ్యప్ప మండల పూజ నిర్వహించారు. ఉదయం నుండి స్వామి వారికి పూర్ణాహుతి, రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన పూజలు ఆశ్రమ స్వాములు చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ సందర్శించి, స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాశ్రమ ప్రతినిధులు, చింతు రామారావు, ఉప్పు లింగరాజు, తంగుడు జోగారావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, బోయిన ఆనందరావు, పుచ్చల విశ్వేశ్వరరావు, పొట్నూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు టెక్కలికి గిడుగు రుద్రరాజు రాక

విశాలాంధ్ర - టెక్కలి : కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమ వారం టెక్కలిల్లోని ఇజ్జువరం విహంగ టెలివిజన్ కార్యాలయం గ్రౌండ్లో మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ జరుగునని నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ దిలీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలోపార్టీలకు అతీతంగా ఉత్తరాంధ్ర కు ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీల సాధన పై యువత పాత్ర అనే అంసంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విధ్యార్థులతో చర్చిస్తారని, ఉత్తరాంధ్ర అభివృద్ధి ఆకాంక్షించే వారు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.

కుల సంఘాలు సమర్ధణీయం కాదు..అయినా అనివార్యం

విశాలాంధ్ర - కొత్తూరు : సమాజంలో కులసంఘాలు సమర్ధనియం కాదు, ..అయినా అనివార్యం ఈ కోణంలో చూస్తే కాపులు ఐక్యత కోసం కప్స్ రాక్స్ సంస్థ ఏర్పాటును తాను స్వాగతిస్తున్నానని, పాతపట్నం నియోనికవర్గం నుండి రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న విద్యావేత్త, గుజరాత్‌లో ఒక కార్పొరేట్ సంస్థలో అతున్నత స్థాయి ఉద్యోగం చేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన పాతపట్నంకు చెందిన సిరిపురం తేజేశ్వరారావు అన్నారు. ఆదివారం కాపుసమాజక వర్గానికి చెందిన కాప్స్ రాక్స్ సంస్థ ఏర్పాటు చేసిన కార్తిక వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులుగా సిరిపురం పాల్గొని మాట్లాడారు, ప్రస్తుత పరిస్థితుల్లో అనేక కుల సంఘాలు న్నాయి, ఈ పరిస్థితిలో అత్యధిక జనాభా ఉన్న కాపలు కూడా తమ ఆధిపత్యం, అధికారం కోసం కుల సంఘాన్ని ఏర్పాటు చేయడం సమర్ధనియం అని సిరిపురం అన్నారు. ఇలా సమావేశాలు, వనబోజనాలుతో ఆరోజు నాలుగు మాటలు చెపితే చాలదు అవసరం అయినపుడు తమ సత్తా ఏమిటో చూపించాలి మంచి నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడానికి నిస్వార్ధంగా ముందుకు రావాలి, అని సిరిపురం కాపు సామాజిక. వర్గానికి పిలుపునిచ్చారు.

2024లో టీడీపీదే అధికారం : బగాది శేషగిరిరావు

విశాలాంధ్ర - టెక్కలి : ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు ఆదివారం టెక్కలి మండలం పోలవరం పంచాయతీ లో టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో కార్యకర్తల తో కలిసి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిని చేసే బాధ్యత మనందరి పైన ఉందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ ప్రభుత్వాన్ని గద్దిదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, మట్టా పురుషోత్తం, కోళ్ల కామేష్, మెండ దమయంతి, మల్లిపెద్ది మధు, ధవల రామచంద్ర రావు, ఇప్పిలి జగదీష్, బోరిగి వెంకట రమణ, బొడ్డేపల్లి లచ్చు,దళ్లి ప్రసాద్ రెడ్డి, బుడంకాయల అభిలాష్, ప్రఫుల్ల, పేరా మురళి, మక్కా శంకర్ రెడ్డి, బొడ్డేపల్లి షణ్ముఖ, కూన శ్రీను, సంపతీ రావు భాస్కరరావు, ధవల శ్రీను, బగాది సునీల్, ధవల వందనం, గణేష్ ప్రధాన్, కరుకోలా లక్ష్మణ్, సతీష్, పవన్,పేరా సాయి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం వాస్తవాలు' పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం వాస్తవాలు అనే పుస్తకాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఆవిష్క రించారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం, వాస్తవాలు పేరిట నిర్వహించిన మేధావులు సదస్సు యొక్క సమగ్ర నివేదికను పుస్తక రూపంలో అచ్చు వేయించారు. ఆ పుస్తకాన్ని స్పీకర్ క్యాంప్ కార్యాలయం ఆమదాల వలస వద్ద ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుక బాటుతనం పారద్రోల టానికి ముఖ్య మంత్రి జగ న్మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన సాగునీటి ప్రాజెక్టులు మరియు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులు అతి త్వరలో పూర్తి కాబోతున్న యన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతు ందని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్య మంత్రి జగ న్మోహన్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వరిపాలన వికేంద్రీకరణ అన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం పోతుందని ఆకాంక్షించారు.

సీతారాంపురంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలోని సీతారాంపురంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను పాస్టర్ రవిబాబు ఆధ్వర్యంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మందికి డాక్టర్ వంశీ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. అనంతరం తల్లిదండ్రులు లేని పిల్లలకు బ్యాగులు, టోపీలు, చిన్నపిల్లలకు బహుమతులు అందజేశారు. గొప్ప పనులు చేసిన 70 మందికి అవార్డులు అందజేశారు.

యాదవులను గుర్తిస్తేనే ఎన్నికల్లో మద్దతు

విశాలాంధ్ర - కంచిలి : రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యాదవ సామాజిక వర్గాన్ని గుర్తించి, తగిన ప్రాధాన్యత ఇస్తేనే తమ మద్దతు ఉంటుందని యాదవ కుల సంఘ నాయకులు స్పష్టం చేశారు. కంచిలి రాధాకృష్ణ మందిరం సమీపంలో ఆదివారం జిల్లా యాదవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో యాదవ గర్జన మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు నర్తు రామారావు, నర్తు నరేంద్ర యాదవ్, కె.ప్రకాష్ తదితరులు మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో యాదవులకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని అలాగే స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఐదు ఎంపీపీ స్థానాలను, ఐదు జడ్పిటిసి స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఒక మున్సిపల్ చైర్మన్, జడ్పీ లేదా డీసీఎంఎస్, కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకాలను యాదవులకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు రాజకీ యాలకు అతీతంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో యాదవుల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. యాదవుల సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : వ్యాధుల నుంచి రక్షణ కు తగిన జాగ్రత్తలు అవసరమని మునిసిపల్ చెయిర్ పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. ప్రజల వ్యక్తిగత పరిశుభ్రత ఉద్దేశించి యూనిసెఫ్ అందించిన నీళ్ళ టాంక్‌ను మునిసిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయగా మెప్మా సిఎంఎం జానకిరామారవు అధ్వర్యంలో ఆదివారం కౌన్సిలర్లు తేజ, మధు మూర్తి, కో ఆప్షన్ సభ్యులు సా ఢిల్లీ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. కుటుంభం లో ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, మరో సారి కరోనా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నట్లు అందుతున్న హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓలు బాలరాజు, సంతోష్, స్వే చ్ఛా వతి దేవి పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్ష్యురాలు కె.సుధారాణి, 23 వార్డుల ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని దైవత్వంతో చూడాలి : మంత్రి డా.సీదిరి అప్పలరాజు



విశాలాంధ్ర - పలాస : ప్రతి మనిషిలో ఉన్న మానవత్వం అదే దైవం అని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం చినబాడాంలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సమాజంలో మతం అనే ఒక మాట చాలా ఎక్కువుగా వినిపిస్తుందని, వాటిపై తన వ్యక్తిగత ఆలోచన అయితే మతం అనేది ప్రతి మనిషి జీవన విధానమని, మనిషి జీవన విధానంపైనే మతం ఆధారపడి ఉంటుందని అన్నారు. మనిషి ఒక్కడే కానీ దేవుడిని పూజించే విధానంలో రక రకాలుగా పూజించి దేవుడుని చేరుకుంటున్నాడని అన్నారు. దేవుడిని చేరుకోవడానికి ఏవైతే బోధనలు ఉన్నాయో వాటిని బోధించిన వ్యక్తి ప్రభువు ఏసు అని అన్నారు. ప్రతి మనిషి మాన వత్వంతో నడుకున్న నాడే ఈ మానవాళి ఎంతో సుఖంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్ మీసాల సురేష్‌బాబు, బొర క్రిష్ణారావు, కౌన్సిలర్ దువ్వాడ సత్యవతి, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్, త్యాడితో పాటు పాల్గొన్నారు. అనంతరం గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో మంత్రి మొక్కలు నాటారు. అలాగే హిమగిరి గిరిజన గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకుల్లో పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలో బైపల్లి పంచాయతీలో నిర్వహించిన క్రిస్మస్ వేడు కులలో రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మందస ఎంపిపి డొక్కరి దానయ్య, బి.వెంగళరావు, కె.జేజేరావు, డొంక జయరాం, విద్యసాగర్, ఎ.దుర్యోధన, పాపారావులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు రెడ్డి సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రజలకు సేవలు అందించేందుకు రెడ్డి ఉద్యోగ సంక్షేమ సంఘం ప్రతినిది దల్లి వీరస్వామి రెడ్డి, జివి రెడ్డి మాస్టర్ అన్నారు. టెక్కలి నియోజకవర్గ పరిధిలో ఉన్న కులం సభ్యులు ఆదివారం, భావనపాడు సముద్ర తీరాన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ కేవలం ఆపదలోఉన్న వారికి సేవలు అందించేది గా ఉంటుందని, ఇందులో కేవలం అన్ని యాజమాన్యాల అన్ని రంగాలలో ఉన్న ఉద్యోగులు సభ్యులు గా ఉన్నారని తెలిపారు. ఈసంఘం ఏర్పాటు చేసి వసంతకాలం అయ్యిందని, భవిష్యత్తులో విస్తృతంగా సేవలు అందించేందుకు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ సంఘం లో 60 మందికి పై సభ్యులు ఉన్నారని, కరోనా కారణంగా కొన్ని కార్యక్రమాలు మాత్రమే చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత, జి.వి.రెడ్డి మాష్టారు, రిటైర్డు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ధర్మారావు లను ఘనంగా సన్మానించారు. అనంతరం క్విజ్ పోటీలు మరియు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే రెడ్డి ఉద్యోగ సంక్షేమ సంఘం 2023 నూతన కేలండర్ ను, ఆవిష్కరించారు. అనంతరంనూతనకమిటీని, ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా దల్లి వీరాస్వామి రెడ్డి, సహధ్యక్షులుగా కోన బాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా మక్క ధనుంజయ రెడ్డి, ట్రజరర్ గా లోపింటి జయకృష్ణ , మహిళా విభాగం కన్వీనర్ గా జీరు పార్వతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా దల్లి తులసీరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, బాపా తేజేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు గా తిప్పాన మధుబాబు, పరపటి రామకృష్ణ, బడే హేమలత, దూపాన తవిటి రెడ్డి, పరిపటి కృష్ణంరాజు, జీరు విగ్నేష్, కార్యదర్శులుగా కమ్మకట్ల తవిటిరెడ్డి, వాకాడ ఉమామహేశ్వరెడ్డి, దారపు పార్వతి, జి.జీవన్ రెడ్డి, సీరపు నాగార్జున రెడ్డి, పరపటి వెంకటేష్, రాజేశ్వరరావు, సతీష్ రెడ్డి, సారధి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి లో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తీర్మానించారు.

అంగట్లో అంగన్వాడీ కోడి గుడ్లు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పౌష్టిక ఆహారం లోపంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా కోడిగుడ్లు, కందిపప్పు, పాలు తదితర వస్తువులతో పౌష్టిక ఆహారం కిట్లును పంపిణీ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న సరుకులు కొన్ని సెంటర్ల అంగన్వాడీ టీచర్లు తమ ఇంటి వద్దనే సరుకులు దించుకొని లబ్ధిదారులకు అంతంతమాత్రమే పంపిణీ చేస్తున్నారు. బయట విక్రయిస్తున్నారని చాలా సార్లు పత్రికల ద్వారా వచ్చిన కోటబొమ్మాళి ఐసీడీఎస్ ప్రొజెక్టు అధికారి కాని, సూపర్‌వైజర్లు కాని పట్టించుకొకపోవడంతో వారు తమకు ఎవ్వరు ఏమిచేయలేరన్న భావనతో యద్దేచ్ఛగా పాస్ట్‌పుడ్‌సెంటర్లుకు, హెూటల్‌కు కోడిగుడ్లుతో పాటు కందిపప్పు తదితర వస్తులు విక్రయిస్తున్నారు. వీటిని చూసిన పలువురు పేదలకు, చిన్నారులకు చేరాల్సిన పౌష్టిక ఆహారం కిట్లు ఇలా అంగన్వాడీ టీచర్లు సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి కారణం అంగన్వాడీ సూపర్‌వైజర్లు, పీఓలు కేంద్రాలను మచ్చుకైన కేంద్రాలను పరిశీలించిన దాఖలాలులేవని దీంతో వారు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాము. మరికొందరైతే ఆంగన్వాడీ టీచర్లు నుంచి వారి పై అధికారులకు వాట వెలుతుందని అందుకే వారు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. కొంతమంది సర్పంచ్‌లు తమ పంచాయతీ పరిధిలో అంగన్వాడీ టీచర్లుపై పిర్యాదు చేసిన వారు ముందే సమాచారం ఇచ్చి వస్తున్నారని సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి కోటబొమ్మాళి ఐసీడీఎస్ కేంద్రం పరిధిలో ఓ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ లబ్ధిపొందుతున్న వారిని అడిగితే పూర్తి సమాచారం తెలుస్తోందని కోరుతున్నారు.

బీసీ పదవుల కోసం ఆశావాహుల పాకులాట

విశాలాంధ్ర - పొందూరు : అధికార పార్టీ కార్యకర్తలకు పదవుల పంపిణీ పండగరాబోతుంది. ఇప్పటికే ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మంత్రులు సహచరుల బృందంలో హడావుడి ప్రారంభ మయ్యింది.అధికారపార్టీ జెండా పట్టినసీనియర్ కార్యకర్తలకే పదవులు వడ్డంపు చేయాలంటూ 56 సామాజిక వర్గ పలు కుల నేతలు, మంత్రులు ఎమ్మెల్యేలు చుట్టూ ప్రదర్శన చేస్తున్నారు.అధినేతల హామీలు తీసుకోవడానికి పలు సామాజిక కులాల పెద్దలు తహ తహలాడుతున్నారు. రాష్ట్రంలో 56 సామాజిక వర్గాల్లో నూతన చైర్మన్ డైరెక్టర్‌ల నియామకం కోసం పోటా పోటీగా నేతల ముందు ప్రదర్శన కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ నేతల ముందు ఆశవాహులు బల ప్రదర్శన చూపించే విధంగా ఆయా కులాల పెద్దలను వెంటసుకుని నేతల ఇళ్లకాళ్ళో టచ్చాడున్నారు. పార్టీలో పనిచేసే వాడికే పదవులుఅంటూ నేతలు చెబుతున్న మాటలకు ఆశావాహులు ధైర్యంతో చైర్మన్ డైరెక్టర్ పదవులు తనదే అంటూ చెప్పుకోస్తున్నారే తప్ప ఆ పదవులు దక్కెంతవరకు ఆశావాహులు తహతహలాడుతున్నారు. వైసిపి సర్కారు రెండు సంవత్సరాల క్రితం 2020 డిసెంబర్ 17వ తేదీన బిసిలకు 56 కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 56 గురు చైర్మన్లు, 672 మంది డైరెక్టర్లులను నియమించారు వారికి విజయవాడ గొల్లపూడి వద్ద కార్యాలయం ఏర్పాటు చేశారు. నేటితో వారి పదవి కాలం పూర్తి కావడంతో రానున్న 2023 జనవరి లేక ఫిబ్రవరి నెలలో నూతన చైర్మన్లు, డైరెక్టర్లు ను నియమించేందుకు ఏపి ప్రభుత్వం ఇప్పటి నుండే కసరత్తు మొదలు పెట్టింది చైర్మన్లు దగ్గర నుండి డైరెక్టర్లు వరకు అన్ని పదవులు కొత్త వారికే అవకాశాలు ఇవ్వనున్నట్లు పార్టీ అధిష్టాన కార్యాలయం నుండి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన విడుదల చేసిన విషయం పాఠకులకు తెలిసినదే. అసెంబ్లీ ఎన్నికలు యాడాది కాలం ఉన్నందున కొత్తవారికి అవకాశం ఇస్తే? పాతవారుఅలక భూనే అవకాశం కనిపిస్తుంది. రాష్ట్రంలో కుల గజ్జిని పెంచే కులాల కార్పొరేషన్ వల్ల ప్రజలకు ఏమీ ఒరిగేది లేదంటూ విమర్శలు చక్కగా వినిపిస్తున్న, అధికార పార్టీ మళ్లీపదవులు పంపిణీ చేసికులాల కురుక్షేత్రంతో రాజకీయాలు చేస్తున్నారని మేధావి వర్గాలు విమర్శలు పేడచెవిన బెట్టి ఓట్ల రాజకీయాలకుపదవులు కట్టబడుతున్నారన్న విమర్శ వినిపిస్తోంది. బీసీల జపంతో అధికారం చేజిక్కించుకోవాలన్నా సర్కారుకు పదవీ శూన్యలైన చైర్మన్లు డైరెక్టర్ల వ్యతిరేక వెల్లువ చవి చూడక తప్పదని స్పష్టంగా వినిపిస్తున్నాయి.

అసందర్భ ఉత్తర్వులను వెంటనే సవరించాలి

ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉపాధ్యాయుల బదిలీల కోసం విడుదల చేసిన జీవో 187, 190లు ఇచ్చిన మార్గదర్శకాలు ఉపాధ్యాయులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని వాటిని తక్షణమే సవరించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గుండు మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక లక్ష్మీ నగర్ పాఠశాల ఆవరణలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు ఉపాధ్యాయులకు మేలు చేకూర్చేవిగా ఉండాలని అన్నారు. జిల్లా కౌన్సిల్ పరిశీలకులు మన్యం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వలన 2015, 2017లలో బదిలీపై వచ్చినవారు పూర్తి కాలం పనిచేయకుండానే రేషనలైజేషన్ గురైన వారు అప్పుడు తీసుకున్న నిర్ణయానికి ప్రిపరేషన్, ఫౌజ్ కేటగిరీలు ఈ బదిలీలలో నిరాకరించడం వలన ఉపాధ్యాయులు తీవ్ర నష్టానికి గురవుతారని ఆవేదన చెందారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మూర్తి మాట్లాడుతూ రోజువారీ తీసుకున్న నిర్ణయాలను ఉత్తర్వుల రూపంలో కాకుండా వెబ్సైట్ ద్వారా అధికారులకు తెలియజేస్తుండటం వలన మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు సొంత నిర్ణయాలు అమలు చేస్తుండడంతో ఉపాధ్యాయులు గందరగోళ పరిస్థితికి గురవుతున్నారని ఆందోళన చెందారు. కౌన్సిల్ సమావేశంలో ఎస్ టి యు నూతన జిల్లా అధ్యక్షునిగా వడాల తమ్మి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బగాది రమణమూర్తి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జి రమణ, పి రామకృష్ణ, ఎస్ రామచంద్రరావు, బి రామారావు, డాక్టర్ విష్ణు మూర్తి, కె.వి.కృష్ణరావు, రామారావు, వసంత కుమారి, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

వింత జంతువు దాడి.. దూడ మృతి

విశాలాంధ్ర - మందస : మండలం గొల్లలపాలెం గ్రామంలో రాపాక కృష్ణారావుకి చెందిన దూడపై ఆదివారం వేకువజామున వింత జంతువు దాడి చేసి చంపింది. ఇటువంటి సంఘటన ఇటీవల లోహరి బందలో కూడా చోటు చేసుకుంది. దీంతో ఉద్దానం ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి జంతువు దాడిలో పశువులు మరణిస్తు న్నాయో ఇంత వరకు అటవీశాఖా కూడా గుర్తించలేదు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం కాశీబుగ్గ ఎఫ్ఆర్‌వో ఎ.మురళీకృష్ణనాయుడు, మందస ఆర్‌డివో రాము, బారువ ఆర్‌డివో విజయసారధి బాబుతో పాటు అటవీ శాఖా సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని పరిశీలించారు. హరిపురం పశువైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, పశుసంవర్ధక శాఖా సిబ్బంది ఎస్.బాలక్రిష్ణ, జి.కళ్యాణ్‌కుమార్, టి.శంకర్‌లు లేగ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు.

స్వచ్ఛమైన రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి

మాజీ ఎంపీ, బిజెపి నాయకులు డాక్టర్ కణితి

విశాలాంధ్ర - పలాస : స్వచ్ఛమైన రాజనీతుజ్ఞుడు దివంగత మాజీ ప్రధాని వాజ్‌పాయి అని ఆయన పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ ఎం.పి, బిజెపి కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథ అన్నారు. వాజ్‌పాయి జయంతి సందర్భంగా ఆదివారం కాశీబుగ్గ సంత మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాజ్‌పాయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం నలుమూలల ఒకటిగా చేసేందుకు స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా జాతీయ రహదారులు నిర్మించారని అన్నారు. మంచి ప్రభుత్వం అంటే ఏమిటో దేశానికి చూపించారని, నీతి నిజాయితీగా అవినీతి రహిత పరిపాలన అందించారని అన్నారు. ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం ద్వారా దేశంలో గల అన్ని పంచాయతీలతో పాటు మారుమూల గ్రామాలకు రహదారులు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో పాలవలస వైకుంఠరావు, అట్టాడ రవిబాబ్జీ, కొర్రాయి బాలక్రిష్ణ, చిరంజీవి, ఎ.ప్రసాదరావు, మీల ప్రసాదరావు, మీల జోగారావు, వైశ్యరాజు రాజు, ధర్మారావు, రోణంకి హేమాచలంలు పాల్గొన్నారు.

ఘనంగా 'టంకాల' జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్వాతంత్ర్య సమర యోధుల సంఘం అధ్యక్షులు, టంకాల శశిభూషణ గుప్త జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ఎస్‌విసిటి ప్రతినిధులు నిర్వహించారు. విశ్రాంత డిఎస్పీ, సి.ఎం.నాయుడు శశిభూషణ గుప్తా శిలాఫలకానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అలాగే ప్రముఖ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, బంకుపల్లి మలయ్యశాస్త్రి విగ్రహానికి ఎస్‌విసిటి ప్రతినిధులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విసిటి, పిఆర్వో, సదాశివుని కృష్ణ, ప్రముఖ న్యాయవాది, నాయుడు రమేష్, వార్డ్ మెంబర్, బంకుపల్లి లోకనాథశర్మ, ఎస్‌విసిటి ప్రతినిధులు, డి.రమేష్, పిఎల్.కాంతారావు, సూరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

దయనీయంగా వంశధార ఎడమ కాలువ

విశాలాంధ్ర - జలుమూరు : మండలం కరకవలస నుంచి రాణ పంచాయతీ పరిధి వరకు సుమారు పదమూడు కిలోమీటర్ల పొడవు గల వంశధార ప్రధాన ఎడమ కాలువ మరమ్మతులు లేక పూర్తిగా అధ్వానంగా తయారైంది. మధ్య మధ్యలో కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తలుపులు పూర్తిగా తుప్పు పట్టి పాడైపోయాయి. తలుపులు ఎత్తిదించుటకు ఏర్పాటు చేసిన యంత్రాలు కనీసం గ్రీజ్ రాయినందున అవి సక్రమంగా పనిచేయడం లేదు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గార : రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రవక్త సంఘం ఆధ్వర్యంలో గార మండలం కొమరవానిపేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు . అనంతరం ఆ సంస్థ డైరెక్టర్ ఎం ఎం మార్కు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరికి ప్రభువని, ఆయన గొప్ప దేవుడని , సర్వ సృష్టికర్తని క్రిస్మస్ సందేశంను తెలిపారు. అనంతరం 200 మందికి వస్త్రాలను పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలు నుంచి పాస్టర్స్ ఎం ఇస్సాకు, ఎన్ యోసేపు, పి డేవిడ్, కె. జేమ్స్, ఎం ప్రేమ కుమార్, బి దినేష్, బి జాకోబు అలాగే 300 మంది పాల్గొన్నారు.

ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చిన వాబ యోగి

విశాలాంధ్ర - సోంపేట : శ్రీకాకుళం జిల్లాలో షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ మెంబర్ అనంత నాయక్ పర్యటనలో భాగంలో సోంపేట మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లాలో నకిలీ బెంతు ఒరియా లపై అధ్యయనం కొరకు వచ్చిన కమిషన్ మెంబర్ కి శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియా లేరని, ఈ జిల్లాలో బెంతు ఒరియాలు చెప్పుకుంటున్న వాళ్ళందరూ కూడా వడ్డీ కులస్థులని వివరిస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఆదివారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఇచ్చిన మామిడి మొక్కను తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో కమిషన్ మెంబర్ అనంత్ నాయక్, ఐటీడీఏ పీవో బీ. నవ్య లు నాటారు. ఈ కార్యక్రమంలో, తరనీ నాయక్, పురేంద్ర సభరో, సవర రాంబాబు, సవర జగన్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

విశాలాంధ్ర - పలాస : అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పలాస నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గౌతు శిరీషా అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 22, 23 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, గాలి క్రిష్టారావు, మల్లా శ్రీనివాసరావు, బడ్డ నాగరాజు, మోహన్, శ్రీనివాసరావు, దేవుడు, గొళ్ల చంద్రరావులు పాల్గొన్నారు.

ఘనంగా కాళింగుల వన భోజనాలు

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బారువలో సముద్రతీరంలో ఆదివారం జరిగిన కాళింగ సామాజిక వర్గీయుల వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బెందాళం అశోక్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఐక్యతగా విజయపథంలో వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ముఖ్య అతిథులకు మెమెంటోలు అందజేశారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని కుశాలపురం గ్రామంలో దివంగత మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి 98వ జయంతి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు సంపతిరావు నాగేశ్వరరావు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఆయన బాటలో కార్యకర్తలు అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు తమ్మినేని గోవిందరావు, వావిలపల్లి చంద్రరావు, ధనలక్ష్మి కేశవనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రూ.50 వేలు విరాళం అందించిన ఎంజీఆర్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : డిసెంబరు25 క్రిస్టమస్ సందర్భంగా ముందుగా క్రిస్టియన్ సోదరులందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి గోవిందరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మెళియాపుట్టి మండలంలో గల సంతలక్ష్మీపురం, ముక్తాపురం, మర్రిపాడు- కె, తదితర గ్రామాలకు చెందిన చర్చిలలో క్రైస్తవ సోదరులకు ఆదివారం 50వేల రూపాయల విరాళాన్ని పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి సంబాల వెంకటరావు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి ఎంజిఆర్ అని తెలియజేస్తూనే, రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులుగా ఇక్కడి నుండి పోటీ చేయనున్నారన్నారు. ఆయనతోపాటు సనపల తిరుపతిరావు, ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

విశ్వేశ్వరరావుకు జెడ్పీటీసీ వసంతరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల వైకాపా సీనియర్ నాయకులు, రాష్ట్ర బిఎస్ఎల్ అధ్యక్షులు పొందల విశ్వేశ్వరరావుకు, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, మండల వైస్ ఎంపిపి ప్రతినిది పొందల రామకృష్ణలు, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. గత కొద్దీకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వారిద్దరూ పరామర్శించి, ఆరోగ్యం గురించి తెలుసున్నారు. వీరితో పాటు ,పొందల రమేష్ నాయుడు, పొందల సునీల్ బాబు వారిని పరామర్శించారు.

మధుర అనుభవాలు పంచుకున్న 'పూర్వ విద్యార్థులు'

విశాలాంధ్ర - నరసన్నపేట : 1991-92వ సంవత్సరం విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో కలుసుకొని, సందడి చేశారు. సుమారు 33 సంవత్సరాలు పూర్తయిన తర్వాత కలుసుకున్న వారందరిలో భావోద్వేగం చోటు చేసుకుంది. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఒకరుకొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా అనాడు వారందరూ చదువుకున్న ఉపాధ్యాయులు, కింతలి పెంటయ్య మాస్టారు, డిసిహెచ్. అప్పలస్వామి, నాటి ప్రైవేట్ ఉపాధ్యాయులు, పొట్నూరు శివప్రసాద్ తదితరులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వాసు, రవి, ధర్మారావు, కేదర్, ఉమామహేశ్వరరావు, వెంకటరమణ, శ్రీనివాసరావు, కూర్మారావు వున్నారు.

రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కవిటి : మండలం మండలంలోని కళింగపట్నం గ్రామంలో ఆదివారం క్రిస్మస్ సందర్భంగా కళింగ పట్నం ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ ప్రాంగణంలో రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారుగా 40 మంది యువకులు తలసేమియా పిల్లల కోసం ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో రక్షణ ఫౌండేషన్ చైర్మన్ లండ.ధర్మరాజు, విశ్వేశ్, కాళి సాహూ, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి,గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ బాధ్యతతో 'నాడు -నేడు'పనులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు బాధ్యత పడి మనబడి నాడు నేడు కార్యక్రమాలు విజయవంతం అవుతున్నట్లు మండల విద్యా సంక్షేమ అధికారి పైడి కూర్మారావు కొనియాడారు. ఆమదాలవలస మండల పరిధిలో గల తోటాడ అక్కివరం పంచాయతీ గోపీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడు నేడు పనులు గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల కమిటీ సహకారంతో వేగవంతంగా నాణ్యత తో జరుగుతున్నట్లు గుర్తించారు. ప్రభుత్వం పాఠశాలకు అందిస్తున్న రివాల్వింగ్ ఫండ్ తో పాటు గ్రామస్తులలో కొంతమంది పెద్దలు విశ్రాంతి ఉద్యోగులు సమన్వయంతో చక్కగా నిర్మించు కుంటున్నట్లు తెలిపారు. మన పాఠశాల మన ఆస్తి మన పిల్లలకే ఉపయోగం అన్న భావనతో పనులు జరిపించుకున్నట్లు వివరించారు. చక్కగా పనులు జరుగుతున్న ఈ పాఠశాల సందర్శనతో ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ గ్రామ సంఘం అధ్యక్షురాలు రేణుక, విశ్రాంత వ్యవసాయాధికారి పూజారి బాలకృష్ణ గ్రామ సంఘం వివోఏ రాజేశ్వరి స్థానిక అంగనవాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

వంశధార గట్టు ఆక్రమణ చేసి 'అపార్ట్‌మెంట్' నిర్మాణం

పట్టించుకోని 'వంశధార' అధికారులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక వంశధార శాఖాధికారుల అలసత్వానికి వంశధార కాలువ గట్లు కబ్జాకు గురౌతున్నాయి. నిన్నటి వరకూ చెరువు గట్లు, ప్రభుత్వ, రెవెన్యూ స్థలాలు కబ్జా చేసి, అక్రమంగా పలు భవనాలు నిర్మాణం చేసుకున్న అక్రమణదారులు, నేడు వంశధార కాలువ గట్లును కైవసం చేసుకొని బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణంలోని జమ్ము జంక్షన్ సమీపంలో వున్న నరసన్నపేట బ్రాంచ్ కెనాల్(ఎన్.బి.సి) గట్టును కొంత మేరకు అక్రమణ చేసి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నా సంబంధిత వంశధార అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఎన్.బి.సిని ఆనుకొని సుమారు 40అడుగుల వెడల్పు, సుమారు 300అడుగుల పొడవుతో నిర్మాణం అవుతున్న అపార్ట్‌మెంట్‌కు గతంలో ఇచ్చిన పంచాయితీ ప్లాన్ అప్రూవల్‌తో భవనం నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కాలువ గట్టు సుమారు మూడు సెంట్లు ఆక్రమణ చేసి, అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్నా, సంబంధిత వంశధార అధికారులు పట్టించుకోకపోవటం విడ్డూరంగా వుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా వంశధార కాలువ గట్టు ప్రక్కన బహుళ అంతస్థు నిర్మాణానికి మేజర్ పంచాయితీ ఎలా ప్లాన్ అప్రూవల్ చేసిందని, పలువురు ప్రశ్నిస్తున్నారు. చెరువుల ప్రక్కన, వంశధార కాలువల ప్రక్కన లూజ్ సోయల్ వుండటం వలన పలు అంతస్థుల నిర్మాణాలు చేయకూడదని చట్టం చెపుతున్నా, చట్టవ్యతిరేకంగా, వంశధార గట్టును ఆక్రమించి చేపడుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని వంశధార అధికారులు నిలుపుదల చేయకుండా, మౌనం వహించి, ఆక్రమణదారులకు సహకరించటం ఎంతవరకూ సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం పాగోడు చర్చిలో పాస్టర్ ఒనేసిము ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వైసీపీ సీఈసీ రాష్ట్ర మెంబర్ ధర్మాన పద్మప్రియ పాల్గొన్నారు. కేకు కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 50 మంది పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఆమెతో పాటు ఎంపీపీ వాన గోపి పాల్గొన్నారు.

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి, కళింగపట్నం, కపాసుకుద్ది గ్రామాలలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా కవిటి గ్రామంలోని చర్చిలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.క్రిస్మస్ పర్వదినాన చుట్టుపక్కల గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చి కి వచ్చి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరంగి మధు, పొల్లయి ఉమామహేశ్వరరావు, బి.శివ, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : క్రైస్తవ మతస్తుల పవిత్ర పండుగైన క్రిస్మస్ వేడుకలను ఆదివారం మండలంలో గల క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్దలతో ప్రార్థనలు ప్రపంచ శాంతి కోసం చేస్తూ వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వచ్చే 2023 సంవత్సరంలో దేశం సుఖసంతోషాలతో, ఆరోగ్యాలతో ఉండాలని స్తుతించారు. ఈ క్రిస్మస్ వేడుకలు స్థానిక మిస్ పాస్కెల్ మెమోరియల్ బాపిస్ట్ చర్చ్‌లో చర్చి వ్యవస్థాపకులు జాన్ ఎడ్వర్డు ఆధ్వర్యంలో జరుగగా కొత్తపేట, కురుడు, కొత్తపల్లి, తర్లిపేట, దంత, ప్రకాష్‌నగర్ కొలనీ, నిమ్మాడ తదితర చోట్ల క్రైస్తవ సోదరులు చర్చ్‌లలో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే స్థానిక చర్చిలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ సోదరులు, పంచాయతీ నాయకులు ఇర్రి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట, బారువలతో పాటు వివిధ గ్రామాల్లో గల క్రిస్టియన్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ సామాజిక వర్గీయులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైసిపి ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ బారువ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బారువ సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, పొడుగు కామేష్, తదితరులు పాల్గొన్నారు.